# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 157 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 06 మే 2026 | పేజీలు : 4




జనగామ సీపీ సత్యనారాయణ రెడ్డికి
**అభినందన**

2



ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం..

# బాగుపడవు

- సర్కారుపై టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

**జనగామ, మన చౌరాస్తా :** 'ఏద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడవు' అంటూ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఎస్ సర్కారుపై మండిపడ్డారు. జనగామ నియోజకవర్గంలోని యశ్వంతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కలు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరిశీలించారు. గత 15రోజులుగా కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నాట్లు వేసేటప్పు డు రైతులు గుర్తు ఉండరు.. ఓట్లు వేసేటప్పుడు మాత్రం గుర్తుకు వస్తారు.. అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని, చివరికి ఆత్మహత్యల దిశగా నెట్టివేస్తు న్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని రైతులు పలు మార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపో వడం శోచనీయమని అన్నారు. అక్కడి నుంచే మార్క్‌ఫెడ్ ఎండీతో మాట్లాడి వెంటనే కొనుగోళ్లు ప్రారంభిం చాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కాంటాలు త్వరగా

## పూర్తి చేయాలి

- ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

3లో




**wanted**

విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింద నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# భూ భారతి దరఖాస్తులపై సమీక్ష

- సాదాబైనామా పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం భూ భారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని,ఎప్పటికప్పుడు వస్తున్న దరఖాస్తు లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా (Simple Sale Deeds) సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. సాదాబైనామా కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా ధృవీకరించాలన్నారు. భూ సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, ఆదాయ పత్రాలు, తదితర వివరాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించి, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షణలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు సమస్యాత్మక కేసులను జిల్లా స్థాయికి పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# సీఐ సత్యనారాయణ రెడ్డికి అభినందన

**జనగామ, మన చౌరాస్తా :** జనగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తన విధి నిర్వహణలో ప్రదర్శించిన అసాధారణ ప్రతిభకు గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ నుంచి ప్రత్యేక ప్రశంసలు, పురస్కారం అందుకున్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఆయన ఉక్కుపాదం మోపిన తీరును కమిషనర్ ఈ సందర్భంగా కొనియాడారు. ప్రధానంగా డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా 'ఈగిల్ టీమ్' ద్వారా పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించి, డ్రగ్స్ రవాణా చేస్తున్న ముఠాలను పట్టుకోవడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా నిబంధనలను పటిష్టంగా అమలు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సైబర్ నేరాల నియంత్రణ మరియు ఐటి నిబంధనల ఉల్లంఘనలపై నిరంతర నిఘా ఉంచారు. 'సత్యనారాయణ రెడ్డి వంటి అధికారులు నిబద్ధతతో పనిచేయడం వల్ల సమాజంలో పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. యువతను తప్పుదోవ పట్టించే డ్రగ్స్ విషయంలో ఆయన తీసుకున్న కఠిన నిర్ణయాలు అభినందనీయం..' అని కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ఈ గుర్తింపు పట్ల జనగామ ప్రజలు, తోటి పోలీస్ అధికారులు సంతోషం వ్యక్తం చేస్తూ సీఐ సత్యనారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

### జండా గద్దెని కూల్చిన వారిపై

## చర్యలు తీసుకోవాలి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం,దర్దపల్లి గ్రామంలో సిపిఎం,సిపిఐ జెండా గద్దెను కూల్చి,కాల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఎం సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పాలకుర్తి మండలం,దర్దపల్లి గ్రామంలో సిపిఎం,సిపిఐ నాయకులు జండా గద్దెను కూల్చిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, ఏదునూరి మదార్, సిపిఐ నాయకులు వేల్పుల యాక లక్ష్మిలు పాల్గొని మాట్లాడుతూ పార్టీ జెండా గద్దెలను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి కుమారస్వామి, వేల్పుల సోమన్న, ఎండి మై బెల్లి, బొచ్చు కేతమ్మ, జిట్టబోయిన లచ్చమ్మ, బెల్లి కొమరయ్య, వేల్పుల నికిత, మామిళ్ల బాలయ్య, మామిళ్ల వెంకన్న, రేగుల కృష్ణ, దుంపల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట

## సీఎం రేవంత్ రెడ్డికి టీఎస్‌జేయూ కృతజ్ఞతలు



**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణలో జర్నలిస్టుల చిరకాల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రెవెన్యూ, I&PR శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గ సహచరులందరికీ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (TSJU) పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నారగౌని పురుషోత్తం గౌడ్, తోకల అనీల్ కుమార్ మంత్రి పొంగులేటిని కలిశారు. గత ప్రభుత్వాల హయాంలో గుర్తింపునకు నోచుకోక ఇబ్బందులు పడ్డ ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు కేబుల్ ఛానల్స్ జర్నలిస్టులకు, వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు జీవో 252 (G.O. 252) ద్వారా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే గొప్ప నిర్ణయం తీసుకున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపారు. గత ప్రభుత్వం కేవలం 23,352 మందికే అక్రిడిటేషన్లను పరిమితం చేయగా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఏకంగా 46,000 మందికి పైగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఈ అవకాశాన్ని విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. మే 1న జిల్లాల్లో కలెక్టర్ల ద్వారా కార్డుల పంపిణీకి ఆదేశాలు జారీ చేయడం, దరఖాస్తులకు మే 10వ తేదీని తుది గడువుగా నిర్ణయించడం, అర్హులైన జర్నలిస్టులందరికీ మెరుగైన ఆరోగ్య, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తామని ప్రకటించడం జర్నలిస్టులకు కొండంత భరోసాను ఇచ్చిందని అన్నారు. ఏప్రిల్ 30తో ముగుస్తున్న బస్ పాస్‌ల గడువును పొడిగించడం ఎంతో ఊరటనిచ్చిందన్నారు.

### ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు

అలాగే, దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులు చారిత్రాత్మకం అన్నారు. ప్రతిష్టాత్మకమైన 'ఫ్యూచర్ సిటీ (Future City)'లో ఎమ్మెల్యేలు, అధికారులతో పాటు జర్నలిస్టులకు కూడా స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి సానుకూలంగా ఉండటం ఆయన దార్శనికతకు నిదర్శనం అన్నారు. 18 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ సహా ఇతర సొసైటీల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు, జర్నలిస్టు సంఘాల్లో సభ్యులు కాని అర్హులైన వారికి కూడా న్యాయం చేసేందుకు మంత్రి పొంగులేటి తీసుకుంటున్న చొరవ అభినందనీయం అన్నారు. అందరూ ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ (JAC)గా ఏర్పడాలన్న మంత్రి సూచనను TSJU స్వాగతిస్తోందని తెలిపారు. ఈ నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న I&PR స్పెషల్ కమిషనర్ శ్రీ జి. ముకుంద రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులకు మా ధన్యవాదాలు తెలిపారు.



# కాంగ్రెస్ మైనార్టీ నాయకులకు సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీలో మైనార్టీ వర్గ నాయకులకు సముచిత గౌరవం లభించింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ అన్వర్, జిల్లా కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ జమాల్‌లను మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో స్థానిక మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ రిజ్వాన్ పాల్గొని నూతనంగా నియామకమైన నాయకులను శాలువాలతో కప్పి, పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మైనార్టీ నాయకుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం మహమ్మద్ అన్వర్, మహమ్మద్ జమాల్ మాట్లాడుతూ... పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న తమను గుర్తించి, ఈ బాధ్యతాయుతమైన పదవులను అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# 'స్వీయ గణన' అవగాహన ఉండాలి

**జనగామ, మన చౌరాస్తా :** భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనగణన2027 ప్రక్రియ ప్రారంభమైందని జనగామ చార్జ్ ఆఫీసర్, తహశీల్దార్ మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గణనలో భాగంగా మొదటి దశలో గృహ జాబితా మరియు గృహ గణన జిల్లాలో మే 11 నుండి జూన్ 09, 2026 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. స్వీయ గణన ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం తొలిసారిగా డిజిటల్ సౌకర్యాన్ని కల్పించింది. పౌరులు ఏప్రిల్ 26 నుండి మే 10, 2026 వరకు se.census.gov.in వెబ్‌సైట్ ద్వారా తమ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. స్వీయ గణన పూర్తి చేసిన తర్వాత ఒక రిఫరెన్స్ ఐడి (Reference ID) వస్తుందని, మే 11 నుండి ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఈ ఐడిని చూపిస్తే సరిపోతుందని తెలిపారు.

# కాంటాలు త్వరగా పూర్తి చేయాలి

- వడ్లను సకాలంలో మిల్లులకు తరలించాలి
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రఘునాథపల్లి, మన చౌరాస్తా** : కాంటాలు త్వరగా పూర్తి చేసి, ధాన్యం బస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కేంద్ర నిర్వాహకులను అదేశించారు. మంగళవారం జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్ర పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం, అలాగే అదే మండలంలోని కంచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పీఏసీఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం బస్తాల కాంటా ఎంత వేస్తున్నారు? కేంద్రాలకు లారీలు సకాలంలో వస్తున్నాయా? తాడిపత్రిలు సరిపడా నిల్వలు ఉన్నాయా? అని కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవాంతరాలు లేకుండా రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు సమృద్ధిగా అందుబాటులో ఉండాలని, రవాణా ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సూచించారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే తూకం వేసి, ఆలస్యం లేకుండా, రైతులు వేచి చూసే పరిస్థితి రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. తేమ శాతం నిర్ధారణ (FAQ standards) ప్రకారం ధాన్యం స్వీకరించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఎటువంటి ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని ఆదేశించారు. ఇక కేంద్రాల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, రికార్డులు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అదే విధంగా కేంద్రాల్లో గల రైతులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం రఘునాథపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలించారు. కేంద్రంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి ఆరోగ్య సమస్యలను, క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరు కావడం, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వైద్యులు, నర్సులు ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన విద్యార్థుల సమ్మర్ క్యాంప్

**జనగామ, మన చౌరాస్తా** : జనగామలోని గౌతమ్ మోడల్ స్కూల్ 17 రోజుల పాటు (ఏప్రిల్ 19 నుండి మే 5వ తేదీ) వరకు వివిధ సంగీత వాయిద్యాల లో (తబల, గీటారు , కీ బోర్డు) మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, చదవడం, రాయడం నిర్వహించిన వేసవి శిబిరం ముగింపు వేడుక ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 6వ వార్డు కౌన్సిలర్ బి.బాలభరద్వాజ్, ఎస్బీఐ మేనేజర్ దుర్గాప్రసాద్, యాదగిరి రెడ్డి, కార్తీక్, లూసిడా హ్యాండ్‌రైటింగ్ ట్రైనర్ ఎం.డి. మెహరాజ్ అహ్మద్ తదితర ప్రముఖులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ మోతే సురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.డి. అహమ్మద్ పాషా పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో విద్యా సాంస్కృతిక రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.






# ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుదలపై రైతులకు అవగాహన సదస్సు

జనగామ, మన చౌరాస్తా : బచ్చన్నపేట మండలం శ్రీనివాస్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ సాగు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బలంగా ఉంటేనే దేశం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి అవసరమని, ముఖ్యంగా ఆయిల్ పామ్ పంట రైతులకు స్థిరమైన ఆదాయం ఇచ్చే లాభదాయక పంటగా నిలుస్తుందని వివరించారు. ప్రభుత్వం ఎకరానికి ₹42,000 వరకు ఆర్థిక సహాయం, ఉచిత మొక్కలు, వ్యవసాయ పరికరాలపై సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆయిల్ పామ్ సాగును విస్తరించి ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.




# మోడీ సభను విజయవంతం చేయాలి

**పాలకుర్తి, మన చౌరాస్తా** : ఈనెల 10వ తేదీ న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాక సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ప్రధాన మంత్రి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా కొన్ని వేల కోట్ల నిధులను మంజూరు చేసి తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, ఉపసర్పంచ్ ఈర్ల రాజు, మండల ఉపాధ్యక్షుడు మామిండ్ల వెంకన్న,గిరిజన మోర్చ అధ్యక్షుడు లకావత్ రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విజయ్ విజయంతో
# మారిన సీన్

తమిళ స్టార్ హీరో జోసెఫ్ విజయ్ సినీ ప్రయాణంలో అత్యంత కీలకంగా నిలిచిన చిత్రం 'జన నాయగన' ఇప్పుడు ఇండియన్ సినిమా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను తన ఆఖరి చిత్రంగా ప్రకటించిన విజయ్, ఇకపై పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతిభావంతుడైన దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రం అసలు ఎన్నికలకు ముందు విడుదల కావాల్సి ఉంది. అయితే పలు కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. నిర్మాణంలో ఆలస్యం, రాజకీయ పరిస్థితులు, అలాగే అనుకోని అడ్డంకులు 'జన నాయగన' ప్రయాణాన్ని కష్టతరం చేశాయి. ఇంతేకాకుండా, ఈ చిత్రానికి సంబంధించిన ఓటిటి డీల్ కూడా మధ్యలో నిలిచిపోయినట్లు ప్రచారం జరిగింది. అదే సమయంలో సినిమాపై ఉన్న హైప్ కూడా కొంత వరకు తగ్గిందనే అభిప్రాయాలు వినిపించాయి. ఈ పరిణామాలన్నీ కలిసి సినిమా ప్రభావం తగ్గిపోయిందనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే తాజా రాజకీయ పరిణామాలు 'జన నాయగన'కు పూర్తిగా కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని పార్టీ ఘనవిజయం సాధించడంతో ఆయన అభిమానుల్లో అపారమైన ఉత్సాహం కనిపిస్తోంది. ఒక హీరోగా మాత్రమే కాకుండా, నాయకుడిగా కూడా విజయ్‌పై ఉన్న విశ్వాసం ఇప్పుడు మరింత బలపడింది. ఇప్పటికే గతంలో 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' వంటి భారీ ప్రాజెక్ట్‌తో విజయ్ తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించారు. భారీ బడ్జెట్, భారీ అంచనాల మధ్య వచ్చిన ఆ సినిమా కూడా అనుమానాలను చెరిపేసి మంచి వసూళ్లు సాధించింది. ఇప్పుడు అదే స్థాయిలో, అంతకంటే ఎక్కువగా 'జన నాయగన'పై అంచనాలు నెలకొన్నాయి.ముఖ్యంగా, ఒక నటుడు ముఖ్యమంత్రిగా మారిన తర్వాత విడుదలవుతున్న అతని ఆఖరి సినిమా కావడం ఈ చిత్రానికి అదనపు క్రేజ్ తీసుకొచ్చింది. అభిమానులు ఈ సినిమాను కేవలం సినిమాగా కాకుండా, ఒక భావోద్వేగంగా చూస్తున్నారు. తమ హీరో రాజకీయాల్లో విజయం సాధించిన ఆనందంలో, ఈ సినిమాకు అపారమైన ఓపెనింగ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. బాక్సాఫీస్ ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'జన నాయగన' ఓపెనింగ్స్ కోలీవుడ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా రికార్డులు బద్దలు కొట్టే అవకాశముంది. మొదటి రోజు వసూళ్లు ఊహించలేనంత స్థాయిలో ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకవేళ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే, వసూళ్లు ఎక్కడ ఆగుతాయో అంచనా వేయడం కూడా కష్టమవుతుంది.




Printed and Published by UPPALANCHI POORNIMA on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : UPPALANCHI NARENDER. Ph : 8555800812, RNI : TGTEL/25/A4350